విలేకరులు కావలెను

మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను

Cell:9247819181,
8309605189

TITLE Code TEL TEL12230

# మన వార్త

ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA



హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల    శనివారం 25 మే 2024    పేజీలు : 4 వెల : రూ.2

# టీజీఎస్ ఆర్టీసీకి లాభాల పంట

**– మంచి స్పందన లభిస్తోన్న ఉచిత బస్ ప్రయాణ**

హైదరాబాద్ **మన వార్త** : ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన మహాలక్ష్మి–మహిళలకు ఉచిత బస్ ప్రయాణ సౌకర్యానికి మంచి స్పందన లభిస్తోంది. మహిళల ప్రయాణ ఆర్థిక భారాన్ని తగ్గించేందుకు అందుబాటులోకి తెచ్చిన ఈ పథకాన్ని.. మహిళలు, బాలికలు, విద్యార్థినులు, థర్డ్ జెండర్లు ఉపయోగించుకుంటున్నారు. అయితే గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో మహాలక్ష్మి ఉచిత ప్రయాణాలతో ప్రయాణికుల రద్దీ రెట్టింపు అయింది. పెరిగిన ప్రయాణికుల సౌలభ్యం కోసం కొత్త బస్సుల కొనుగోలుపై టీఎస్ ఆర్టీసీ దృష్టిపెట్టింది. రోజువారి ఆర్టీసీ ప్రయాణికుల సంఖ్య దాదాపు 20 లక్షలకు పెరిగింది. గ్రేటర్ జోన్ పరిధిలో ఆర్టీసీ ప్రస్తుతం 2900 బస్సులను నడిపిస్తోంది. ఈ సంవత్సరం చివరి నాటికి గ్రేటర్ జోన్ లో బస్సుల సంఖ్యను 3500కు పెరగాలని టీఎస్ ఆర్టీసీ లక్ష్యంగా పెట్టుకుంది. రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో ఎలక్ట్రికల్, డీజిల్ బస్సులను పెంచుకునే దిశగా ఆర్టీసీ సంస్థ కసరత్తు చేస్తోంది. మొన్న జరిగిన ఎన్నికల పుణ్యమా అని టీఎస్ ఆర్టీసీ కి లాభాల పంట పండింది. పొరుగు రాష్ట్రాలలో ఓటు హక్కు ఉన్న




హైదరాబాద్ నగర వాసులు భారీ సంఖ్యలో ఓట్లేయడానికి బస్సుల ద్వారా వెళ్లొచ్చారు. దాదాపు 54 లక్షలకు పైగా ప్రయాణించారు. దీనితో టీఎస్ ఆర్టీసీకి రూ.24.22 కోట్ల ఆదాయం వచ్చింది. ఒక పక్క మహిళలకు ఉచిత ప్రయాణ రాయితీని ఇస్తూనే మరో పక్క సంస్థ ఆదాయాన్ని పెంచుకునే మార్గాలను అన్వేషిస్తోంది. టీఎస్ ఆర్టీసీలో గరిష్ఠంగా రోజుకు 55 లక్షల మంది ప్రయాణాలు సాగిస్తున్నారు. మహిళలకు ఉచిత ప్రయాణ సదుపాయంతో ఆర్డినరీ, ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో సీట్ల భర్తీ నిష్పత్తి (ఆక్యుపెన్సీ రేషియో– ఓఆర్) 95–120 శాతం వరకు నమోదవుతోంది. స్త్రీలకు ఉచితం లేని సూపర్‌లగ్జరీ, డీలక్స్, ఏసీ బస్సుల్లో ఓఆర్ 65–70 శాతం వరకు ఉంటున్నట్లు తెలుస్తోంది. ఈ బస్సుల్లోనూ ఆక్యుపెన్సీ రేషియో శాతం పెంచుకోగలిగితే ఆదాయం పెరుగుతుందని సంస్థ భావిస్తోంది. ఇందుకోసం రూట్ల వారీగా అదనపు ఆదాయానికి ఉన్న అవకాశాల్ని గుర్తించడంపై తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ దృష్టి పెట్టింది. అదేవిధంగా ఆర్టీసీ బస్టాండ్ల దగ్గర ప్రైవేట్ బస్సులు, ప్రైవేట్ వాహనాలు ఆగకుండా చూడటం, డిమాండ్ ఉన్న రూట్లలో డీలక్స్, సూపర్‌లగ్జరీ, ఏసీ సర్వీసుల్ని అధికంగా నడపడం వంటి చర్యలు చేపట్టనున్నట్లు తెలుస్తోంది. హైదరాబాద్–శ్రీశైలం మధ్య గతంలో సూపర్‌లగ్జరీ బస్సులు మాత్రమే ఉండేవి. ఇటీవల ఏసీ బస్సుల్ని సంస్థ ప్రవేశపెట్టింది. దీంతో ఈ మార్గంలో ప్రయాణికులకు కొత్త సౌకర్యంతో పాటు సంస్థకు ఆదాయం పెరిగింది. ఇదే తరహా ప్రయోగాల్ని మరికొన్ని రూట్లలో చేసేందుకు టీఎస్‌ఆర్టీసీ కసరత్తు చేస్తోంది.ప్రయాణికుల డిమాండ్ ను దృష్టిలో పెట్టుకుని జూన్ 15 నాటికి నగరంలో 150 కొత్త బస్సులు రోడ్లపైకి తీసుకొచ్చే దిశగా అధికారులు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. వీటిలో 125 మెట్రో డీలక్స్ బస్సులు, 25 ఎలక్ట్రిక్ బస్సులు ఉండనున్నట్లు, వీటిని విద్యాసంవత్సరం ప్రారంభం నాటికి అందుబాటులోకి తేవడమే లక్ష్యంగా అధికారులు పనిచేస్తున్నారు. మరో ఆరు నెలల్లో గ్రేటర్‌లో దశలవారీగా 450 ఎలక్ట్రిక్ బస్సులు తెస్తామని ఇప్పటికే ఆర్టీసీ ఉన్నతాధికారులు ప్రకటించారు.

## రాష్ట్ర ఆవిర్భావ వేడుకలకు ఏర్పాట్లు చేయాలని సీఎస్ ఆదేశం

హైదరాబాద్ **మన వార్త** : జూన్ 2న రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా చేపట్టాల్సిన ఏర్పాట్లపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి శుక్రవారం ఉన్నతాధికారులతో సమీక్షించారు. రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని నిర్వహించేందుకు ఈసీ ప్రభుత్వానికి అనుమతి ఇవ్వడంతో, అందుకు తగిన విధంగా విస్తృత ఏర్పాట్లు చేయాలని శాంతి కుమారి అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ



వేడుకలను సికింద్రాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్స్ లో నిర్వహించనున్నట్లు తెలిపారు.సీఎం ముందుగా గన్ పార్క్ ను సందర్శించి తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద అమరవీరులకు నివాళులర్పిస్తారని అన్నారు. ఈ సందర్భంగా పరేడ్ గ్రౌండ్ వద్ద చేపట్టాల్సిన ఏర్పాట్ల పై అధికారులకు సీఎస్ దిశానిర్దేశం చేశారు. ప్రముఖులు ప్రయాణించే మార్గాలలో అవసరమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని, పార్కింగ్ స్థలాలను కేటాయించేటప్పుడు ట్రాఫిక్ రూట్ మ్యాప్‌ను సిద్ధం చేసి ట్రాఫిక్ కు అంతరాయం కలుగకుండా జాగ్రత్తలు చేపట్టాలని పోలీసు శాఖను ఆదేశించారు. సభా ప్రాంగణం పరిసర పారంతాలలో పారిశుధ్య పనుల నిర్వహణ తోపాటు తాగునీటి సౌకర్యాలు ఏర్పాటు చేయాలని, రోడ్డుకు ఇరువైపులా రంగురంగుల జెండాలను అలంకరించాలని జీహెచ్‌ఎంసీ అధికారులకు సూచించారు. పండుగ వాతావరణాన్ని తలపించేలా కళాకారులతో ప్రదర్శనలు ఏర్పాటు చేయాలని సాంస్కృతిక శాఖను ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఆదేశించారు. అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించాలన్నారు.

## పార్టీ రాష్ట్ర అధ్యక్షుల నియామకాలపై ఫోకస్



**– పార్టీల్లో సంస్థాగత మార్పులు చేయనున్న పార్టీలు**

హైదరాబాద్ **మన వార్త** : తెలంగాణలో రాజకీయ పార్టీలు మార్పులు కూర్పుల దిశగా ముందుకు సాగుతున్నాయి. మూడు ప్రధాన పార్టీలు కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీలు సంస్థాగతంగా సంచలన మార్పులకు శ్రీకారం చుట్టబోతున్నాయి. రాష్ట్ర రాజకీయాల్లో చక్రం తిప్పే పార్టీల రాష్ట్ర అధ్యక్షుల నియామకాలపై ఫోకస్ పెట్టాయి కాంగ్రెస్, బీజేపీ. ఇక మరో పార్టీ బీఆర్ఎస్ సైతం ఇదే దిశగా అడుగులు వేస్తోంది. పార్టీని ఏ రకంగా ముందుకు తీసుకెళ్లాలి? ఎలాగూ రాష్ట్ర అధ్యక్షుడిగా కేసీఆర్ ఉంటారు, వర్కింగ్ ప్రెసిడెంట్ గా కేటీఆర్ ఆల్రెడీ ఉన్నారు. అడిషనల్ గా ఇంకేమేమి చేయాలి? ఈ దిశగా కేసీఆర్ కసరత్తు చేస్తున్నారు.తెలంగాణలో అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలు ముగిశాయి. పార్లమెంట్ ఎన్నికల ఫలితాలు జూన్ 4న విడుదల కాబోతున్నాయి. అప్పటివరకు రాజకీయ పార్టీల నేతలకు కొంత గ్యాప్ దొరికింది. ఈ గ్యాప్ లో.. ఆయా పార్టీల్లో ఎలాంటి సంస్థాగత మార్పులు చేయాలి? అనేదానిపై అన్ని పార్టీలు దృష్టి పెట్టాయి. అసెంబ్లీ ఎన్నికలకు ముందు బండి సంజయ్ ని తొలగించిన ఆయన స్థానంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా కిషన్ రెడ్డిని నియమించారు.కాగా, అసెంబ్లీ, లోక్ సభ ఎన్నికల వరకు మాత్రమే కిషన్ రెడ్డి అధ్యక్షుడిగా ఉంటారని ముందుగానే జాతీయ స్థాయి నాయకత్వం క్లారిటీ ఇచ్చింది. దాంతో దాదాపుగా జూన్ నెలలోనే కిషన్ రెడ్డి అధ్యక్ష పదవి నుంచి తప్పుకోవడం ఖాయం. అదే నెలలోనే బీజేపీలో అధ్యక్ష మార్పు ఉండబోతోంది.ఇటు కాంగ్రెస్ పార్టీ విషయానికి వస్తే.. ఆ పార్టీ అధ్యక్షుడిగా రేవంత్ రెడ్డి ఉన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీని విజయతీరాలకు చేర్చారు. 2019లో బీఆర్ఎస్ మరోసారి అధికారం చేపట్టింది. ఆ తర్వాత వర్కింగ్ ప్రెసిడెంట్ పదవిని కేటీఆర్ కి కట్టబెట్టారు. అధ్యక్షుడిగా కేసీఆర్, వర్కింగ్ ప్రెసిడెంట్ గా కేటీఆర్ ఇద్దరూ.. ఈ ఎన్నికల్లో కీలక పాత్ర పోషించారు. అయితే అనుకున్న ఫలితాలు రాలేదు. బీఆర్ఎస్ అధికారం కోల్పోయింది. మళ్లీ కార్యకర్తలను, పార్టీని పునరుత్తేజం చేసేందుకు క్షేత్రస్థాయిలో బలోపేతం చేసే దిశగా కేసీఆర్ అడుగులు వేస్తున్నారు.

## పాలీసెట్ కౌన్సెలింగ్ షెడ్యూల్

హైదరాబాద్ **మన వార్త** : పాలిటెక్నిక్ కాలేజీల్లో 2024–25 విద్యాసంవత్సరానికిగానూ ప్రవేశాలకు సంబంధించిన కౌన్సెలింగ్ షెడ్యూలవిడుదలయ్యింది. ఈ మేరకు జూన్ 20వ తేదీ నుంచి కౌన్సెలింగ్ ప్రక్రియ ప్రారంభించాలని సాంకేతిక విద్యా శాఖ నిర్ణయించింది. తాజా షెడ్యూల్ ప్రకారం.. జూన్ 22వ తేదీ నుంచి తొలి విడత వెబ్ ఆప్షన్ల నమోదుకు అవకాశం కల్పిస్తారు. వారికి జూన్ 30వ తేదీన సీట్ల కేటాయింపు చేయనున్నారు. ఇక రెండో విడత కౌన్సెలింగ్‌ను జూలై 7వ తేదీన ప్రారంభించనున్నారు. జూలై 9న వెబ్ ఆప్షన్లకు అవకాశం ఇచ్చి.. 13వ తేదీన సీట్లు కేటాయించనున్నారు. జూలై 21వ తేదీ నుంచి ఇంటర్నల్ స్లైడింగ్‌కు అవకాశం కల్పించారు. జూలై 24వ తేదీ లోపు అన్ని సీట్లను కేటాయించనున్నారు. జూలై 23 స్పాట్ అడ్మిషన్లకు మార్గదర్శకాలు విడుదల చేయనున్నారు.



మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA
epaper
చదవడానికి QR కోడ్‌ను స్కాన్ చేయండి
http://manavaartha.net
MANA VAARTHA

## వడ్లకు బోనస్ ఇవ్వకపోతే అసెంబ్లీని ముట్టడిస్తాం



ఖమ్మం జిల్లా మన వార్త : అన్ని రకాల వరి ధాన్యానికి రూ. 500 బోనస్ ప్రకటించాలని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు డిమాండ్ చేశారు. సన్నవడ్లు, దొడ్డు వడ్లని కాకుండా అన్నిరకాల వడ్లకు ఇచ్చేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు.ఖమ్మం జిల్లాలో రైతులతో ముచ్చటించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రైతులకు బీఆర్ఎస్ అండగా ఉంటుందని తెలిపారు. రైతు సమస్యలను పరిష్కరించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని ధ్వజమెత్తారు. జీలుగు విత్తనాలు ఇవ్వడం లేదని హరీష్ రావుకు రైతులు చెప్పారు. ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పర్యటిస్తున్నారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ.. రైతుల ఫోన్ నుంచి తల్లాడ ఏవోకు ఫోన్ చేసి మాట్లాడారు. రైతులకు జీలుగు విత్తనాలు ఎందుకు ఇవ్వడం లేదంటూ ఏవోను హరీష్ రావు ప్రశ్నించారు. రైతులకు రేపటి నుంచి జీలుగు విత్తనాలు సరఫరా చేస్తామని ఏవో తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాయమాటలతో అధికారంలోకి వచ్చిందన్నారు. రైతులకు ఇస్తానన్న రుణమాఫీ నేటికీ ఎందుకు ఇవ్వలేదని నిలదీశారు. రూ.2 లక్షల రుణమాఫీ ఎందుకు అమలు చేయట్లేదని ప్రశ్నించారు.

## రాజన్న ఆలయం కళ్యాణకట్ట గోశాలను తనిఖీ చేసిన

# ఆలయ ఇంచార్జ్ ఈఓ రామకృష్ణ ..



**వేములవాడ, మే 24 (మన వార్త ప్రతినిధి నందు):**
వేములవాడ విధుల లో నిర్లక్ష్యం ఉండరాదని ఉద్యోగుల కు సూచించారు వెంట ఏఈవోలు బ్రహ్మన్న శ్రీనివాస్ ,ప్రతాప నవీన్ కుమార్ ,గోశాల పర్యవేక్షకులు గుండు నరసింహమూర్తి, సీసీ ఎడ్ల శివ సాయి ఉన్నారు.

# జిహెచ్ఎంసి అధికారి కిషన్ రాసలీలలు..



**కుత్బుల్లాపూర్ మే 25 (మన వార్త ప్రతినిధి: అంతోని)**
కుత్బుల్లాపూర్ గాజులరామారం సర్కిల్ సూరారంలో ఎన్ఎఫ్ఏగా విధులు నిర్వహిస్తున్న కిషన్ అనే వ్యక్తి తనకింద పనిచేస్తున్న ఓ మహిళ కార్మికురాలను గత కొన్ని రోజులుగా లైంగికంగా వేధిస్తున్నాడు. దీనికి సంబంధించిన వీడియోలు ఇప్పుడు వైరల్‌గా మారాయి.వారం రోజుల క్రితమే సదరు ఎస్ఎఫ్ఐ ఫిర్యాదు రావడంతో బీసీ మల్లారెడ్డి అతనిని సస్పెండ్ చేసి విచారణ చేస్తున్నారు. తాజాగా అతనిని శాశ్వతంగా విధులనుంచి తొలగించేందుకు ఉన్నత అధికారులకు సిఫార్సు చేస్తున్నట్లు తెలుస్తుంది. కాగా జంట సర్కిల్ పరిధిలో గతంలో ఇలాంటి వ్యవహారాలు బయటపడ్డాయి.తాజాగా ఈ వ్యవహారంపై వీడియోలు వైరల్ అవుతున్నాయి..

## టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ గౌడ్ కుమార్ కుశుభాకాంక్షలు

# తెలిపిన నర్సారెడ్డి భూపతిరెడ్డి...



**కుత్బుల్లాపూర్ మే 25 (మన వార్త ప్రతినిధి: అంతోని)**
తెలంగాణ శాసనమండలి సభ్యులు (ఎమ్మెల్సీ) మరియు టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్ జన్మదినం సందర్భంగా తెలంగాణ శాసనమండలి కార్యాలయంలో వారిని శాలువాతోసత్కరించి,పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి భూపతిరెడ్డి.

# మండల స్థాయి కబడ్డీ పోటీల్లో చెక్కపల్లి విజయం..



**వేములవాడ మే 24 (మన వార్త ప్రతినిధి నందు):**
క్రీడలు మానసికొల్లడానికి దోహద పడతాయని ఎస్పీ అఖిల్ మహాజన్ అన్నారు.వేములవాడ రూరల్ మండలం నూకలమర్రిలో పోలీసుల అధ్వర్యంలో నిర్వహిస్తున్న వాలీబాల్, కబడ్డీ పోటీలను ప్రారంభించారు. పోటీల్లో భాగంగా చెక్కపల్లి, నూకాలమర్రి గ్రామాల మధ్య కబడ్డీ మ్యాచ్ రసవత్తరంగా జరిగింది. హోరా హోరిగా జరిగిన మ్యాచ్ లో చెక్కపల్లి జట్టు విజయం సాధించింది. క్రీడాకారులకు ఎస్పీ శు భాకాంక్షలు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ నాగేంద్ర చారి, సీఐ శ్రీనివాస్ ఎస్ఐ మారుతి గ్రామస్థులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

# గొల్లగూడెంలో కోలాటం గజ్జ పూజ కార్యక్రమం...



**భద్రాద్రి, మే 24(మన వార్త)**
కొత్తగూడెం జిల్లా సుజాతనగర్ ప్రతినిధి జక్కుల పాల్గున సుజాతనగర్ మండలం గొల్లగూడెం గ్రామంలో 40 రోజులపాటు హరే శ్రీనివాస కోలాట బృందం గురూజీ టి వెంకటనారాయణ ఆధ్వర్యంలో గొల్లగూడెం కళాకారులు 20 నుంచి 30 మంది వరకు హరే శ్రీనివాస కోలాట బృందం చే ప్రత్యేక శిక్షణ తీసుకొని కోలాటం నేర్చుకోవడం జరిగినది ఈ సందర్భంగా గురువారం రాత్రి 8 గంటల సమయంలో కోలాట బృందానికి వెంకటనారాయణ గురుజి ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించి స్వామివారి వద్ద నమస్కారాలను ప్రత్యేకంగా ఏర్పాటు చేసి గజ్జ పూజ కార్యక్రమం నిర్వహించారు కార్యక్రమం అనంతరం భక్తులకు ప్రసాదాలు పంచిపెట్టారు ఈ సందర్భంగా గురూజీ మాట్లాడుతూ స్వామివారి ఆనందం కొరకు కోలాటం ఏర్పాటు చేయడమనేది ఎన్నో ఏళ్ల నుండి వస్తున్న ఆచారం అని ఇప్పటివరకు 20 నుంచి 30 వరకు బ్యాచిలకు కోలాటం నేర్పించడం జరిగిందని ఇట్టి కోలాటం నేర్చుకున్న భక్తులు దేవుడి ముందు తమ ఆనందాన్ని వ్యక్తపరుస్తూ దేవుని వద్ద సంతోషంగా ఆడే ఆడే ఈ కోలాటం అని ఈ సందర్భంగా తెలియజేశారు అలాగే కోలాటం లో కొప్పు మాలిక ఎదురు బదురు సొంత బుజ్జి అనే పదాలతోటి కోలాట కార్యక్రమాన్ని నిర్వహిస్తారని తెలిపారు ఈ గజ్జ పూజా కార్యక్రమంలో గ్రామస్తులు గ్రామ పెద్దలు మహిళలు పిల్లలు కోలాట బృందం పాల్గొన్నారు

# మిమిక్రీ రమేష్ గెలుప ప్రజాస్వామ్యానికి మలుపు

**భద్రాద్రి కొత్తగూడెం, మే24 (మన వార్త)**
భద్రాద్రి కొత్తగూడెం పట్టభద్రుల ఎం ఎల్ సి అభ్యర్థి జేల్లారపు రమేష్ సీరియల్ నెం 31 ఇండిపెండెంట్ అభ్యర్థిగా పోటీ చేస్తున్నానని రమేష్ అన్నారు నిస్వార్థంతో నిజాయితీగా సేవ చేసే అవకాశాన్ని తనకు ఇవ్వాలని కోరారు కొత్తగా రాజకీయాల్లోకి వచ్చిన నేను ఏదో ఆశల పల్లకి మిమ్మల్ని ఏక్కిస్తాను అని అనడం లేదు మీకు ఏదో చేస్తానని ఆశ చూపి మాయమాటలు చెప్పడానికి నేను రాలేదని మీ అందరికి సుపరిచితుడ ను అభిమానిని మిమిక్రీ ద్వారా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నుంచి అమెరికా వరకు నా మిమిక్రీ కల ద్వారా ఎంతో మందికి ఎన్నో రకాలుగా సంతోషాన్ని ఆనందాన్ని అందించినానని ఇప్పుడు రాజకీయాల ద్వారా నన్ను ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలిపిస్తే పట్టభద్రులు ఈరోజును ఉద్యోగాలు లేక ఎన్నో బాధలు పడుతూ చిన్న చిన్న పనులు చేసుకుంటూ వారు జీవనం వెలదీస్తున్నారు అలాంటి వారి కష్టాలు కన్నీళ్లు చూసి కనీసం వారి కష్టాలను కన్నీళ్ల ను ఎమ్మెల్సీ అభ్యర్థిగా నన్ను గెలిపిస్తే చట్టసభలలో వారి ప్రస్తావన తీసుకొచ్చి వారికి న్యాయం జరిగేలా చూస్తానని ఈ సందర్భంగా అన్నారు ఈ రోజున



మనం చూస్తున్న రాజకీయాలు ఏ విధంగా ఉన్నాయి అంటే కమిషన్లు కు కక్కుర్తి పడుతూ కాంట్రాక్టర్లతో కుమ్మక్కై విద్యను వైద్యాన్ని సామాన్యులు అందుకోలేని పరిస్థితుల్లో రాజకీయాలు పనిచేస్తున్నాయని ప్రజాస్వామ్యంలో ఏదో చేస్తానని నేను ఎమ్మెల్సీ అభ్యర్థిగా నిలబడలేదని చదువుకొని పట్టాలు చేత పట్టుకొని ఆకలి కడుపుతో అలమటిస్తున్న పట్టభద్రులకు కాస్తయినా న్యాయం చేయగలనన్న నమ్మకంతో ఈ రోజున వరంగల్ ఖమ్మం నల్గొండ అభ్యర్థిగా మీ ముందుకు వచ్చాను నన్ను ఆశీర్వదించి గెలిపించాలని ప్రతి ఒక్క పట్టబద్ధుడికి నా మనవిని విన్నవించుకుంటున్నాను అన్నారు మిమిక్రీ రమేష్ ప్రజాస్వామ్యానికి మలుపు అంటూ మార్పుతోనే పురోగతి సాధ్యం అవుతుందని తెలియజేస్తూ నన్ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ప్రార్థిస్తున్నాను అన్నారు


# మల్లన్నను గెలిపిద్దాం రాజ్యాంగాన్ని కాపాడుదాం...



**-భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎమ్మెల్సీ ఎన్నికల కో-ఆర్డినేటర్ నాగా సీతారాములు**

**భద్రాద్రి కొత్తగూడెం, మే 24(మన వార్త)**
భద్రాద్రి కొత్తగూడెం అనునిత్యం రాష్ట్రం, కేంద్రంలో జరుగుతున్న అన్యాయాలను, అక్రమాలను ఎండగడుతు తన యూట్యూబ్ ఛానెల్, పేపర్ ద్వారా నిలదీస్తున్న తీన్మార్ మల్లన్న చింతపండు నవీన్ ఎమ్మెల్సీ ఉపఎన్నికల్లో గెలిపించి రాజ్యాంగాన్ని కాపాడాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎమ్మెల్సీ ఎన్నికల కో-ఆర్డినేటర్ నాగా సీతారాములు అన్నారు. ఖమ్మం, వరంగల్, నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో సిపిఐ, సిపిఎం, టిజెఎస్ పార్టీలు బలపరిచిన కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్నకు ఓటయాలని కోరుతూ సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషాతో కలసి నాగా సీతారాములు జిల్లా కేంద్రం కొత్తగూడెంలో విస్తృత ప్రచారం చేశారు. ప్రభుత్వ, ప్రైవేట్ బ్యాంకులు, సింగరేణి హెడ్ ఆఫీస్, మెయిన్ హాస్పిటల్ ఉద్యోగులను, జిల్లా కోర్టు ఉద్యోగులను, బార్ కౌన్సిల్ సభ్యులైన పట్టభద్రులను కలిసి తీన్మార్ మల్లన్నకు మొదటి ప్రాధాన్యత ఓటు ఇవ్వాలని ప్రచారం చేశారు. ఈ ప్రచార కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కోనేరు చిన్ని, శంకర్ నాయక్ , జిల్లా మహిళా అధ్యక్షురాలు దేవి ప్రసన్న, టీజేఎస్ నాయకులు శివప్రసాద్ , ఏఎంసీ చైర్మన్ రాంబాబు, కాంగ్రెస్ పార్టీ మైనారిటీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు ఎండి కరీం పాషా, వార్డు కౌన్సిలర్ వై శ్రీనివాస్ రెడ్డి, జమలయ్య, శ్రీనివాస్, చారి, ఏఐటియుసి రమణ మూర్తి, ఐఎన్టియుసీ ప్రభాకర్, చుంచుపల్లి మండల అధ్యక్షుడు ఆంతోటి పాల్, లక్ష్మీదేవి పల్లి మండలం ఓబిసి అధ్యక్షులు బొబ్బిశెట్టి వీరబాబు, వెంకట్ యాదవ్, బొల్లం ఉదయ్ కుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ఫీజుల నియంత్రణ చట్టం చేయాలి..



**మేడ్చల్-మల్కాజిగిరి మే 25 (మన వార్త ప్రతినిధి: అంతోని)**
రాష్ట్రంలో ఫీజుల నియంత్రణ చట్టం అమలు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది అని ఎస్ ఎఫ్ ఐ రాష్ట్ర కార్యదర్శి నాగరాజు అన్నారు. ఎస్ ఎఫ్ ఐ మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం ఈసీఐఎల్ లో ఎస్ ఎఫ్ ఐ జిల్లా కార్యాలయంలో 'తెలంగాణ రాష్ట్రంలో ఫీజుల నియంత్రణ చట్టం – ఆవశ్యకత' అనే అంశంపై రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ మేడ్చల్ – మల్కాజ్గిరి జిల్లా ప్రధాన కార్యదర్శి రాథోడ్ సంతోష్ తీర్మానాన్ని ప్రవేశ పెట్టారు. ఫీజు నియంత్రణ చట్టం ప్రవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఏర్పాటు చేయాలని, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లాలో 1400 పైగా ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలు ఉన్నాయని.అనంతరం ముఖ్య అతిథి నాగరాజు మాట్లాడుతూ ఫీజుల నియంత్రణ చట్టం తీసుకొస్తామని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించినా ఇప్పటి వరకు ఎలాంటి చొరవ చూపలేదు అన్నారు. ఎస్ ఎఫ్ ఐ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా 374 విద్యా సంస్థల్లో సర్వే చేసినట్టు తెలిపారు. గ్రామంలో సర్వే చేస్తే.. ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో 374 విద్యాసంస్థల్లో సర్వేలు నిర్వహిస్తే విద్యార్థి తల్లిదండ్రులకు వేల కోట్లు ఖర్చు అవుతున్నట్టుగా తేలింది అన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వ విద్యా రంగంపై విద్యార్థుల తల్లిదండ్రులకు నమ్మకం లేదు అన్నారు. ప్రభుత్వ స్కూల్స్ లో సరైన సౌకర్యాలు, టీచర్స్ లేరు అన్నారు. ప్రైవేట్, కార్పొరేట్ స్కూల్స్ వర్క్ షాప్స్ పేరుతో విద్యార్థుల తల్లిదండ్రులను ఆకర్షితున్నట్టు తెలిపారు. హైదరాబాద్, ర ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కార్తీక్,రాథోడ్ సంతోష్, ఐద్వా మహిళా సంఘం జిల్లా కార్యదర్శి ఎం.వినోద,మహిళ సంఘం నాయకురాలు శారద, సిఐటియు జిల్లా అధ్యక్షుడు ఎర్ర అశోక్, ఏఐఎస్ఎఫ్ జిల్లా కన్వీనర్ అన్వర్, ఏఐఎస్ఎఫ్ కాప్ర మండల కన్వీనర్ సతీష్, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి సత్యప్రసాద్, ఏఐవైఎఫ్ నాయకులు ప్రసాద్,మహేష్, స్ఫూర్తి గ్రూప్ బాధ్యులు శ్రీమన్నారాయణ, ఎస్రావు విజ్ఞాన వేదిక యాదగిరిరావు, మూఢనమ్మకాలు గిరిష్, జెవివి జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు వంశి, జిల్లా సహాయ కార్యదర్శి లు అవినాష్,కార్తీక్, ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు మహేశ్వర్,శివ, తదితరులు పాల్గొన్నారు.

# ఇసుకాసురులనుంచి సొమ్ము రికవరి చేయాలి..

-బినామీలతో బీ ఆర్ ఎస్ నాయకులు టెండర్లు.
-రైతులకు నష్ట పరిహారం చెల్లించాలి.
-మార్కెట్ మాజి చైర్మన్ తుమ్మేటి సమ్మీ రెడ్డి.



**జమ్మికుంట, మే 24( మన వార్త ప్రతినిధి):** మానేరు పరివాహక ప్రాంతంలో ఇసుక క్వారీలను నిలిపివేయాలని మరియు అధికారులపై జరిమానా విధిస్తూ ఇచ్చిన ఎన్జిటి కోర్టు తీర్పు ఇవ్వగా తీర్పు ను స్వాగతిస్తూ ఉత్తర్వులకు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు మాజీ మార్కెట్ చైర్మన్ తుమ్మేటి సమ్మిరెడ్డి హర్షం వ్యక్తం చేశారు.40 సంవత్సరాల నుండి కాపాడుకున్న ప్రకృతి సంపద అయిన మానేరువాగు ఇసుకను టిఆర్ఎస్ పార్టీకి చెందిన నాయకులు బినామీ టెండర్లు వేసి కాజేసారని అన్నారు.జమ్మికుంట పట్టణంలోని తన నివాసంలో శుక్రవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సమ్మీ రెడ్డి మాట్లాడారు.తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సమ్మిరెడ్డి విజ్ఞప్తి చేస్తూ బిఆర్ఎస్ ప్రభుత్వంలో మానేరు పరివాహక ప్రాంతంలో ఇసుక రవాణానిలుపుదల కోసం ప్రజాస్వామ్య పోరాటాలు చేసిన అనేకమంది రైతుల పై, యువకుల పైన అక్రమ కేసులు బనాయించి, అప్పటి ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి, అవినీతి అధికారులు కొంత మంది పోలీసులు కలిసి నానా రకాలుగా రైతులను ప్రజలను వేధింపులకు గురిచేసారని అన్నారు. మూడు జిల్లాల్లో 38క్వారిలకు బీఆరెస్ నాయకుల బీనామీలతో టెండర్లు వేయించారని ఆరోపించారు.ఇసుక దోపిడిపై మేము పోరాటాలు చేసామని,కొండపాక, కోర్కల్ ఇసుక టెండర్లలో గంగుల కమలాకర్ అనుచరులు ఉన్నారని తెలిపారు.ఎనిమిది ఇసుక రీచుల్లో 500కోట్ల దోపిడీ జరిగిందని,మూడు జిల్లాల్లో వెయ్యి కోట్లు లూటి చేసారు. వేల ఎకరాలు పొలాలు దెబ్బ తిన్నాయి. రైతుల పొలాల్లో ఇసుక మేటలు పేరుకు పోయి ఉన్నాయి. కోట్లాది రూపాయల వ్యయంతో నిర్మించిన రోడ్లు ధ్వంసం అయినట్లు పేర్కొన్నారు.అధికార పార్టీ నాయకుల అండ దండలతో అధికారులు సైతం రెచ్చిపోయారు. అధికారుల తప్పుడు నివేదిక వల్ల ఇసుక దోపిడీ జరిగిందన్నారు.గ్రీన్ ట్రిబ్యునల్ కోర్టు 50కోట్లు పెనాల్టీ వేసిందని,రైతులపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తి వేయాలని కోరారు. బీఆరెఎస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఎన్జీటిలో కేసు వేశాం. ఈ ప్రాంతంలో దోపిడికి ముఖ్య కారణం జగ్గారెడ్డి అని తెలిపారు.గ్రీన్ ట్రిబ్యునల్ కోర్టు తీర్పు ప్రకారం అధికారులపై వెంటనే జరిమానా వసూలు చేసి నష్టపోయిన రైతులకు అందించాలని, అప్పటి రైతుల పైన పెట్టిన అక్రమ కేసులపై విచారణ జరిపి వెంటనే కేసులను తొలగించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరారు.ఈ సమావేశంలో మానేరు పరిరక్షణ సమితి నాయకులు కంకణాల సురేందర్ రెడ్డి, ఎండి సలీం, మైస మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# అసలైన విత్తనాలు కొనుగోలు చేసి లాభాలు పొందాలి..

**జమ్మికుంట, మే 24( మన వార్త ప్రతినిధి):** అసలైన విత్తనాలు కొని అధిక లాభాలు పొంది రాష్ట్ర మరియు దేశ అభివృద్ధికి వెన్నెముకలా నిలవాలని రైతులకు హుజురాబాద్ సబ్ డివిజన్ పోలీసులు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా శుక్రవారం జై కిసాన్ పోస్టర్ ఆవిష్కరించారు.అనంతరంహుజురాబాద్ సబ్ డివిజన్ పరిధిలోని రైతులకు హుజురాబాద్ ఏసిపి సిహెచ్ శ్రీనివాస్ జి మాట్లాడుతూ రైతులందరూ వర్షాకాలం లో పంటలు వేసుకోవడానికి దుక్కి దున్ని సదును చేసుకొని విత్తనాల కొరకు ఎదురుచూస్తూ ఉంటున్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో నకిలీ విత్తనాల బెడద ఎక్కువగా ఉండటం వల్ల రైతుకు మోసపోకుండా మంచి విత్తనాలను కొనుగోలు చేసి మంచి పంటను మీరు పొందాలని హుజురాబాద్ సబ్ డివిజన్ పోలీస్ తరపున విజ్ఞప్తి చేస్తున్నారు. ప్రస్తుతం మార్కెట్లో మంచి విత్తనాలతో పాటు నకిలీ విత్తనాల బెడద ఎక్కువగా ఉన్నందున రైతులు మోసపోకుండా నాణ్యమైన పత్తి విత్తనాలను వరి విత్తనాలను ఎంచుకొని మీ పంట పొలాల్లో నాటుకోవాలని సూచించారు.విత్తనాల కొనుగోలు అధిక డీలర్ షాపులలో మాత్రమే కొనుగోలు చేయాలి అనధికార వ్యక్తుల నుంచి విత్తనాలను కొనుగోలు చేయరాదు.మార్కెట్లో విత్తనాలను ఖరీదు చేసేటప్పుడు కచ్చితంగా బిల్లు తీసుకోవాలని ఎక్కడైనా తక్కువ ధరకు వస్తున్నాయని ఆశపడి నకిలీ విత్తనాలను తీసుకుంటే ఆ తర్వాత భారీగా నష్టపోతారని అలాంటి నష్టం మీకు వాటిల్లకుండా ఉండాలంటే నాణ్యమైన విత్తనాలను ఎంచుకొని తీసుకోవాలని సూచించారు. విత్తనాలు కొనుగోలు చేసినబిల్లుపై రైతు సంతకం మరొక డీలర్ సంతకం తప్పనిసరిగా చేయాలి, పంటకాలం ముగిసే వరకు విత్తన ప్యాకెట్ మరియు రసీదు



దాసిపెట్టుకోవాలి, విత్తనాలు కొనుగోలు చేసేటప్పుడు విత్తన ప్యాకెట్ పై గరిష్ట చిల్లర ధర కు మించి కొనుగోలు చేయరాదు, విత్తనం ఎన్నుకునేటప్పుడు శాస్త్రవేత్తలు, వ్యవసాయ అధికారులు సలహాలు తీసుకోవాలి,ఎవరైనా ఎక్కడైనా నకిలీ విత్తనాలు మీకు ఇవ్వాలని చూసిన మీ దృష్టికి వచ్చిన వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్ లో కానీ, సంబంధిత పోలీసు అధికారులకు కానీ లేదా వ్యవసాయ అధికారులకు కానీ సమాచారం అందించాలని కోరారు. సూచనలు పాటించి నాణ్యమైన విత్తనాలను కొనుగోలు చేసి మంచి రాబడులను పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలోహుజురాబాద్ ఏసిపిసిహెచ్ శ్రీనివాస్ జి, హుజూరాబాద్ పట్టణ,రూరల్ సీఐ లు,జమ్మికుంట పట్టణ రూరల్ సీఐ లు, వినవంక, ఇల్లందకుంట, సైదాపూర్,కేశవపట్నం ఎస్సై లు పాల్గొన్నారు.

# సీనియర్ నాయకులను ఇంచార్జి విస్మరిస్తున్నారు..

**-నాయకులు ఆవేదన.**



**జమ్మికుంట, మే 24( మన వార్త ప్రతినిధి):** కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులను హుజూరాబాద్ నియోజకవర్గ ఇంచార్జి ప్రణవ్ విస్మరిస్తూ ఇటీవల కాంగ్రెస్ పార్టీలో చేరిన బీ ఆర్ ఎస్ నాయకులకు ప్రాధాన్యత ఇస్తున్నారని పలువురు నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు.జమ్మికుంట పట్టణంలోని ఒక ఫంక్షన్ హాల్ లో పట్టణ అధ్యక్షుడు కసుబోజుల వెంకన్న అధ్వర్యంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సీనియర్ నాయకులు మీడియాతో మాట్లాడుతూ కష్టనష్టాలకు ఓర్చుకొని కాంగ్రెస్ పార్టీ కోసం అహర్నిశలు కృషి చేసిన నాయకులను కాంగ్రేసు పార్టీ హుజూరాబాద్ నియోజకవర్గ ఇంచార్జి ఓడితల ప్రణవ్ గుర్తించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.గతంలో జరిగిన ఉపఎన్నికలలో ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర నాయకులు,ప్రస్తుత ఎమ్మెల్సీ బల్మూరు వెంకట్ కు అధిష్టానం హుజూరాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్లె అభ్యర్థిగా టికెట్ ఇస్తే గెలుపుకోసం కష్టపడ్డామని గుర్తు చేశారు. వెంకట్ ఓటమి పాలైనా కాని నియోజకవర్గంలో పర్యటిస్తూ శుభ కార్యాలకు,అశుభ కార్యాలయాలకు హాజరై తవంతు సహాయాన్ని అందిందిస్తూ పార్టి బలోపేతానికి ఇంటికి ఒక కార్యకర్తను తయారు చేసారని చెప్పారు.ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో వొడితల ప్రణవ్ కు ఎమ్మెల్యే అభ్యర్థిగా అధిష్టానం టికెట్ ఇస్తే అతని గెలుపుకోసం కార్యకర్తల%శీ% అహర్నిశలు కృషి చేశామని చెప్పారు.ఆకృషి ఫలితమే ప్రణవ్ కు అధిక ఓట్లు వచ్చి ప్రత్యర్థి పై స్వల్ప ఓట్ల తో ఓటమి పాలైన విషయాన్ని గుర్తు చేశారు.అధిక ఓట్లు రావడానికి కాంగ్రెస్ పార్టీ బలపడటానికి బల్మూరి వెంకట్ బలగం సీనియర్ కార్యకర్తలు కారణమని చెప్పారు. పార్టి బలోపేతానికి అహర్నిశలు కృషి చేసిన సీనియర్ నాయకులను ప్రణవ్ విస్మరిస్తూ పార్లమెంట్ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన బీ ఆర్ ఎస్ నాయకులకు అందలం ఎక్కిస్తున్నారని ఆరోపించారు. అసెంబ్లీ ఎన్నికలలో ఓటమికి కారకులైన బీ ఆర్ ఎస్ పార్టీ నాయకులను కాంగ్రెస్ పార్టీలో చేర్పిస్తూ,కరడుగట్టిన,నరనరానా జీర్ణించుకున్న కాంగ్రెస్ కార్యకర్తలను విస్మరిస్తూ మనోభావాలను దెబ్బతీసేలా ప్రణవ్ ప్రవర్తిస్తున్నారని అన్నారు.బల్మూరి పార్టీని పార్టీని బలపరిస్తే ప్రణవ్ పతనం చేస్తున్నారని ఆరోపించారు.పార్టీలో పనిచేసి,పార్టీని గుండెలలో, జెండాలు భుజాన మోస్తే కార్యకర్తల భాద ఏమిటో తెలిసేదని అన్నారు.సీనియర్ నాయకులను,కార్యకర్తలను విస్మరిస్తున్న విషయాన్ని అధిష్టానానికి తెలిసేలా చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమములో పలువురు నాయకులు కార్యకర్తలు, 30 వార్డ్ ల నుండి 300 మంది కార్యకర్తలు, జమ్మికుంట , ఇల్లందకుంట, హుజురాబాద్ మండల నాయకులు పాల్గొన్నారు.

# మాజీ మంత్రి మల్లారెడ్డి కి మరో షాక్...



**మేడ్చల్ జిల్లా షామీర్ పేట్ మే 25 (మన వార్త ప్రతినిధి: అంతోని)** షామీర్ పేట్ మండలంలోని బొమ్మరాసిపేట పెద్ద చెరువు ఎఫ్ టి ఎల్ లో నిర్మించిన ప్రహరీ గోడ కూల్చివేత చెరువు ఎఫ్ టి ఎల్ లో అక్రమ నిర్మాణాలు చేశారంటూ మల్లారెడ్డి పై ఫిర్యాదులు జెసిబిల సహాయంతో చెరువులో నిర్మించిన ప్రహరీ గోడలను కూల్చివేసిన ఇరిగేషన్ రెవెన్యూ అధికారులు. దళితుల నుంచి రైతుల నుంచి సుమారు 25 ఎకరాల భూమిని మాజీ మంత్రి మల్లారెడ్డి కబ్జా చేశాడని బాధితులు ధర్నాకు దిగారు. మా భూమిని మాకు ఇవ్వాలని అధికారులను కోరారు.

## వేములవాడ ఏరియా ఆసుపత్రి లో రాష్ట్ర వైద్య విధాన పరిషత్ కమిషనర్

# ఆకస్మిక తనిఖీలు..



**వేములవాడ మే 24 (మన వార్త ప్రతినిధి నందు):** వేములవాడ ఏరియా ఆసుపత్రిని రాష్ట్ర వైద్య విధాన పరిషత్ కమిషనర్ డాక్టర్ అజయ్ కుమార్ శుక్రవారం రోజున ఆకస్మిక తనిఖీ చేశారు. ఆస్పత్రిలో రోగులకు అందుతున్న సేవలు, రికార్డుల నిర్వహణ, పరిశుభ్రత తదితర అంశాలపై ఆయన ఆసుపత్రిలో తిరిగి పరిశీలించారు. చికిత్స పొందుతున్న రోగులను వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా ఆస్పత్రిలో రోగులకు అందిస్తున్న సేవలపై ఆయన వైద్యాధికారులను అభినందించారు.సుమారు లక్ష 40 వేల మంది ఓపి సేవలను ఏడాదిలో అందుకున్నట్లు తెలిపారు. ఆయన వెంట సూపరిండెంట్లు డాక్టర్ రేగులపాటి మహేష్ రావు, మురళీధర్ రావు, వైద్యాధికారులు సంతోష్ చారి, తిరుపతి, నిషాత్ సల్మా సుభాషిని మరియు వైద్య సిబ్బంది ఉన్నారు.

## మెదక్ ఎమ్మెల్యే మైనపల్లి రోహిత్ కు క్యాబినెట్ లో ఛాన్స్?



**మల్కాజ్గిరి ,జిల్లా మే 25 (మన వార్త ప్రతినిధి: అంతోని)** మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు కుమారుడు మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ కు క్యాబినెట్లో ఛాన్స్ త్వరలో తెలంగాణ క్యాబినెట్ విస్తరణ జరగనుంది యువ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ ను క్యాబినెట్లోకి తీసుకునే ఛాన్స్ ఉన్నట్లు సమాచారం ఈ మేరకు రోహిత్ కు ఢిల్లీ పెద్దల నుంచి ఫోన్ వచ్చినట్లు తెలుస్తోంది ఒకవేళ మంత్రివర్గంలో చోటు లభిస్తే అతి చిన్న వయసులో మంత్రిగా రికార్డ్ సృష్టిస్తారని మైనంపల్లి అభిమానులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు

# ఎరువుల దుకాణాలలో తనిఖీలు..



**జమ్మికుంట, మే 24( మన వార్త ప్రతినిధి):** జమ్మికుంట పట్టణంలోని విత్తనాల,ఎరువుల దుకాణాలలో వ్యవసాయ శాఖ,పోలిసులు శుక్రవారం సంయుక్తంగా తనిఖీలు చేపట్టారు.లైసెన్సులు, స్టాకు,బిల్లు పుస్తకాలు పరిశీలించారు. నకిలీ విత్తనాలు నకిలీ మందులు అమ్మరాదని డీలర్లకు సూచించారు. ఒకవేళ అమ్మితే వారిపై పిడియాక్ట్ కింద కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు. వానాకాలం సీజన్ సమీపిస్తున్న నేపథ్యంలో రైతులకు నకిలీ విత్తనాలు విక్రయించకుండా ముందస్తుగా తనిఖీలు చేసినట్టు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో హుజూరాబాద్ డివిజన్ ఏ సిపి శ్రీనివాస్ జీ,జమ్మికుంట పట్టణ సీఐ వరగంటి రవి, వీనవంక ఎస్సై తోట తిరుపతి,వ్యవసాయ అధికారి గోవర్ధన్ రెడ్డి తదితరులు వున్నారు.

## మహేష్ బాబు వదిలేసిన రీమేక్ సినిమాలు



**మన వార్త** సూపర్ స్టార్ కృష్ణ నట వారసుడిగా ఇండస్ట్రీకి ఎంట్రీ ఇచ్చిన మహేష్ బాబు ఆయన కెరియర్ లో ఇప్పటి వరకు ఎన్నో సినిమాలు చేసి మంచి విజయాలను అందుకున్నాడు.ఇక అందులో భాగంగానే అందులో కొన్ని హిట్ సినిమాలు కూడా ఉన్నాయి. ఇక మహేష్ బాబు లాంటి నటుడు ఇండస్ట్రీ లో మరొకరు లేరని చెప్పడంలో ఎంత మాత్రం అతిశయోక్తి లేదు. ఇక ఆయనకి నటన పరంగా అయితే ఇండియా లోనే ఆయనని టచ్ చేసే నటుడు మరొకరు లేరు. ఇక మహేష్ బాబు తో కొన్ని రీమేక్ సినిమాలను చేయాలని చూసిన కూడా ఒరిజినల్ తో పోలిస్తే ఇప్పుడు చేసేదంతా ఆర్టి ఫిషియల్ గా అనిపిస్తుంది. తప్ప అంత పర్ఫెక్ట్ గా అయితే అనిపించదు. కాబట్టి మహేష్ బాబు చేసిన పాత్రలు ఆయన పోషించిన నటన అనేది చాలా ప్యూర్ గా ఉంటుంది. కాబట్టి ఆయాన్ని అందరూ కాపీ చేయాలనుకున్నా కూడా అది ఎవ్వరి వల్ల కావడం లేదు. ఇక ఇదిలా ఉంటే మహేష్ బాబు కి రీమేక్ సినిమాలు చేయడం అంటే అసలు నచ్చదు. ఒకవేళ తప్పనిసరి పరిస్థితుల్లో రీమేక్ చేయాల్సి అవసరం వస్తే మాత్రం ఆ సినిమా ఒరిజినల్ ని డైరెక్ట్ చేసిన దర్శకుడు తోనే మహేష్ బాబు సినిమా చేయాలనుకుంటాడు. ముఖ్యంగా తమిళ్ సినిమా అయిన తుపాకీ సినిమా తెలుగు లో మంచి విజయాన్ని సాధించింది. ఇక మహేష్ తో తమిళ్ కత్తి సినిమాను తెలుగులో రీమేక్ చేయాలనుకున్నప్పుడు మహేష్ బాబు మురుగదాస్ డైరెక్షన్ లో చేస్తేనే ఆ సినిమా నేను చేస్తాను అని చెప్పడం అప్పట్లో ఆ న్యూస్ ఒక సంచలనాన్ని సృష్టించింది. అయితే 'కత్తి ' సినిమాను ముందుగా మహేష్ తో రీమేక్ చేయాలనుకున్నారు.

## దిల్‌రాజు మాత్రమే చేయగలడు



తెలుగులో ఒకప్పుడు వరుస సినిమాలతో సూపర్ డూపర్ సక్సెస్ లను అందుకొని స్టార్ ప్రొడ్యూసర్ గా గుర్తింపు పొందిన నిర్మాత దిల్ రాజు.. అయితే ప్రస్తుతం ఈయన చేస్తున్న సినిమాలన్నీ కూడా బాక్సాఫీస్ వద్ద ఆశించిన విజయాలనైతే సాధించలేకపోతున్నాయి.ఇంకా కొన్ని సినిమాలు సూపర్ సక్సెస్ గా మిగులుతుంటే, మరికొన్ని సినిమాలు మాత్రం భారీ ఫ్లాప్ లుగా మిగులుతున్నాయి. ఇక ఇలాంటి క్రమంలోనే ఆయన తన తమ్ముడి కొడుకు అయిన శిరీష్ ను హీరోగా పెట్టి చేసిన "లవ్ మీ" అనే సినిమా చేస్తున్నారు. ఇక ఈ సినిమా రిలీజ్ కి రెడీ అవుతుంది. ఇక అందులో భాగంగానే రీసెంట్ గా ఈ సినిమాకి సంబంధించిన ఫ్రీ రిలీజ్ ఈవెంట్ ను నిర్వహించారు. ఇక అందులో భాగంగానే ఈ ఈవెంట్ కి అల్లు అరవింద్ ముఖ్య అతిది గా వచ్చారు. ఇక ఆయన ఈ సినిమా గురించి మాట్లాడుతూ ఈ సినిమా టీజర్ చూస్తుంటేనే సినిమా సూపర్ డూపర్ సక్సెస్ అయ్యే విధంగా అనిపించింది. ఇక ఇంతకు ముందు ఈ సినిమా దర్శకుడైన అరుణ్ ఇంతకుముందు ఏదైనా సినిమా చేసావా అని అడిగాను అతను చేయలేదు అని చెప్పాడు. ఇక ఫస్ట్ సినిమాలతో దర్శకులకు కూడా అవకాశం ఇచ్చే నిర్మాత దిల్ రాజు అని చెప్పగా, దానికి అల్లు అరవింద్ నవ్వుతూ మీరు కూడా కొత్త వాళ్లకు ఛాన్స్ ఇవ్వండి అని అనగా ఆ మాటలు విన్న అల్లు అరవింద్ నేను అలాంటి సాహసం చేయలేను అంటూ తిరిగి సమాధానం ఇచ్చాడు. ఇక ధైర్యం గాకొత్త డైరెక్టర్స్ ను పరిచయం చేసి హిట్టు కొట్టడం లో ఆయనను మించిన ప్రొడ్యూసర్ లేదు అంటూ మాట్లాడటం విశేషం. ఇక ఇదిలా ఉంటే ఇప్పటివరకు దిల్ రాజు పరిచయం చేసిన చాలా మంది దర్శకులు ఇండస్ట్రీలో స్టార్ట్ డైరెక్టర్లుగా కొనసాగుతున్నారు.

## క్వార్టర్స్‌కు సింధు, అస్మిత



**మన వార్త** మలేషియా మాస్టర్స్ సూపర్500 బ్యాడ్మింటన్ టోర్నీ మహిళల సింగిల్స్ క్వార్టర్‌ఫైనల్లోకి పివి సింధు, సంచలనాల అస్మిత చాలీహా ప్రవేశించారు. ప్రపంచ ర్యాంకింగ్స్‌లో 15వ స్థానంలో ఉన్న పివి సింధు గురువారం జరిగిన రెండోరౌండ్ పోటీలో 21-13, 12-21, 21-14తో మాజీ ఛాంపియన్ సిమ్-య్యుజిన్(కొరియా)ను చిత్తుచేసింది. ప్రపంచ ర్యాంకింగ్స్‌లో సిమ్ 34వ ర్యాంక్ క్రీడాకారిణి. ఇక యువ సంచలనం అస్మిత చాలీహా ఏకంగా 3వ సీడ్ బివెన్ జంగ్(అమెరికా)ను ఓడించి పెను సంచలనాన్ని నమోదు చేసింది. ప్రపంచ ర్యాంకింగ్స్‌లో 53వ స్థానంలో ఉన్న 24ఏళ్ల అస్మిత హోరాహోరీ పోరులో 21-19, 16-21, 21-12తో బివెన్ జంగ్‌ను ఓడించింది. సూపర్500 బ్యాడ్మింటన్ టోర్నీలో అస్మిత క్వార్టర్స్‌కు చేరడం ఇది రెండోసారి. క్వార్టర్‌ఫైనల్లో అస్మిత 16వ ర్యాంక్ క్రీడాకారిణి, చైనాకు చెందిన జెంగ్-ష్మిమన్‌తో తలపడనుంది. ఇక పురుషుల సింగిల్స్‌లో కిరణ్ జార్జి 13-21, 18-21తో 5వ సీడ్ జి-జియా(చైనా) చేతిలో, మహిళల డబుల్స్‌లో త్రీసా జోలీ-గాయత్రి గోపీచంద్ జంట 18-21, 22-20, 14-21తో కొరియా జంట చేతిలో ఓటమిపాలయ్యారు. ఇక మిక్స్‌డ్ డబుల్స్‌లో బి.సుమిత్‌రెడ్డి-సిక్కిరెడ్డి జంట 9-21, 15-21తో టాప్‌సీడ్, మలేషియాకు చెందిన చెన్-టాంగ్, టో-ఇ-వుయ్ చేతిలో వరుససెట్లలో పరాజయాన్ని చవిచూశారు. మరో పోటీలో సిమ్రన్ సింఘ్విరితికా ఠక్కర్ జంట 17-21, 11-21తో 2వ సీడ్ మలేషియా జోడీ చేతిలో ఓటమిపాలయ్యారు.

## రాజు యాదవ్ ఫుల్ మూవీ రివ్యూ



**మన వార్త** జబర్దస్త్ లో తనకంటూ ఒక ప్రత్యేకమైన ఇమేజ్ ను క్రియేట్ చేసుకున్న నటుడు గెటప్ శీను.. అయితే ఈయనను బుల్లితెర కమలహాసన్ అని కూడా పిలుస్తూ ఉంటారు.ఎందుకంటే వైవిధ్యమైన క్యారెక్టర్లు చేస్తూ ప్రేక్షకులకు నవ్వు తీసుకువచ్చే ప్రయత్నం అయితే చేస్తూ ఉంటాడు. మరి అలాంటి క్రమంలోనే గెటప్ శీను ఈమధ్య సినిమాల సంఖ్యను భారీ సంఖ్యలో పెంచినట్టుగా తెలుస్తుంది. తను హీరోగా రాజు యాదవ్ అనే ఒక పేరుతో ఒక సినిమా చేశాడు. అయితే ఈ సినిమా ఇవాళ్ళ రిలీజ్ అయింది. ఈ సినిమా ఎలా ఉంది.? గెటప్ శ్రీను హీరోగా చేసిన మొదటి ప్రయత్నం సక్సెస్ అయిందా లేదా అనే విషయాలను మనం ఒకసారి బ్రీఫ్ అనాలాసిస్ ద్వారా తెలుసుకుందాం. ముందుగా ఈ సినిమా కథ విషయానికి వస్తే రాజు యాదవ్ అనే ఒక వ్యక్తి తన బాడీలో జరిగిన కొన్ని మార్పులు వల్ల ఆయన ఎప్పటికీ నవ్వుతూనే ఉంటాడు. ఇక దానివల్ల ఆయన చాలా రకాల ఇబ్బందులను కూడా ఎదుర్కొంటూ ఉంటారు. జనాలు చాలామంది వీడికి పిచ్చా ఏంటి అని అనుకుంటున్నారు. కానీ తను అలాంటి ఒక ప్రాబ్లం ను ఫేస్ చేస్తూ చాలా ఇబ్బందులకు గురి అవుతూ ఉంటాడు.తన ఫేస్ మీద నుంచి నవ్వు పోయి మామూలు మనుషులాగ కావాలంటే తనకు ఒక సర్జరీ కూడా చేయాల్సిన అవసరం అయితే ఉంటుంది. అయితే దానికి సంబంధించిన డబ్బులను సమకూర్చే పనిలో రాజు యాదవ్, వాళ్ల నాన్న ఇద్దరూ బిజీగా ఉంటారు. అయితే ఇంతలోనే లోనే తనకు స్వీటీ (అంఖితా కారట్) అనే అమ్మాయి కలుస్తుంది. ఇక వీళ్ళ మధ్య ప్రేమ అనేది కూడా చిగురుస్తుంది. మరి రాజు యాదవ్ తన మూతికి సర్జరీ చేయించుకొని మామూలుగా అయ్యాడా లేదా అనేది తెలియాలంటే మీరు ఈ సినిమాని చూడాల్సిందే.

## హనుమాన్ డైరెక్టర్‌తో చందమామ..!



**మన వార్త** టాలీవుడ్ బ్యూటీకాజల్ ప్రస్తుతం సత్యభామ సినిమాతో ప్రేక్షకుల ముందుకు రానున్న సంగతి తెలిసిందే. లేడీ ఓరియంటెడ్ సినిమాగా తెరకెక్కుతున్న ఈ సినిమాలో పవర్ఫుల్ ఏసిపి ఆఫీసర్గా కాజల్ కనిపించనుంది.సుమన్ చిక్కాల దర్శకత్వంలో రూపొందిన ఈ సినిమాలో నవీన్ చంద్ర కీలక పాత్రలో నటిస్తున్నాడు. ఈ ఏడది జూన్ 7న సత్యభామ ప్రేక్షకులు ముందుకు రానుంది. దీంతో ఈ సినిమాకు సంబంధించిన ప్రవోషన్స్ లో పాల్గొంటూ సందడి చేస్తుంది కాజల్ అగర్వాల్.ప్రశాంత్ నీల్ హనుమాన్ తో తన సత్తాచాటుకున్న యంగ్ అండ్ ఎనర్జిటిక్ డైరెక్టర్. కొత్త కొత్త ప్రాజెక్టు లతో అందరినీ ఆకర్షిస్తూ ఆకట్టుకుంటున్నారు.అయితే కాజల్.. హనుమాన్ డైరెక్టర్ప్రశాంత్ వర్మతో సినిమా చేయబోతుందంటూ వార్తలు వైరల్ అయిన సంగతి తెలిసిందే. కానీ ఆ ప్రాజెక్టు టేక్ ఆఫ్ కాలేదు. తాజాగా దీనిపై సత్యభామ ప్రమోషన్స్ లో స్పందించింది కాజల్. ఆమె మాట్లాడుతూ ప్రశాంత్ వర్మ పట్ల నేను చాలా హ్యాపీగా ఉన్నానని.. హనుమాన్ తో భారీ సక్సెస్ అందుకున్నాడంటూ వివరించింది. మా కాంబినేషన్ గురించి ఇప్పటికి ఎన్నో చర్చలు జరిగాయని అయితే ప్రస్తుతం ఈ ప్రాజెక్టు హోల్డ్ లో ఉందంటూ వివరించింది.కాగా ప్రస్తుతం కాజల్ చేసిన కామెంట్స్ నెట్ వైరల్ అవడంతో.. ప్రశాంత వర్మ, కాజల్ కాంబోలో సినిమా అనుకున్నారా అంటూ ఆశ్చర్యపోతున్నారు. వీరిద్దరు కాంబోలో సినిమా వస్తే నిజంగానే బాగుంటుంది అంటూ తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఇక ప్రశాంత్ వర్మా హనుమాన్ సీక్వెల్ జై హనుమాన్‌తో పాటు.. రణ్‌వీర్ సింగ్‌తో కలిసి మరో సినిమాలో సటించనున్నాడు. దీంతో కాజల్, ప్రశాంత్ వర్మసినిమా వీటి తర్వాత సెట్స్ పైకి వస్తుందనే అంచనాలు వేస్తున్నారు నెటిజన్స్.

## ఎంఎస్ సుబ్బలక్ష్మి బయోపిక్‌లో..?



**మన వార్త** ప్రముఖ గాయని ఎంఎస్ సుబ్బలక్ష్మి బయోపిక్‌లో హీరోయిన్ కీర్తీ సురేష్ నటించనున్నారా? అంటే అవుననే అంటున్నాయి తమిళ చిత్ర పరిశ్రమ వర్గాలు. మహానటి సావిత్రి బయోపిక్‌గా రూపొందిన 'మహానటి' (2018)లో తన అద్భుత నటనతో ప్రేక్షకులను కట్టిపడేశారు కీర్తీ సురేష్. ఈ చిత్రానికిగాను ఉత్తమ నటిగా జాతీయ అవార్డును కూడా అందుకున్నారామె. ఆ తర్వాత రెగ్యులర్ కమర్షియల్ సినిమా లతో పాటు లేడీ ఓరియంటెడ్ చిత్రాలు చేస్తున్న కీర్తి తాజాగా ఎంఎస్ సుబ్బలక్ష్మి బయోపిక్‌లో నటించనున్నారని భోగట్టా. ఈ సినిమా దర్శకుడు, నిర్మాణ సంస్థ వంటి వివరాలు అధికారికంగా ప్రకటించనప్పటికీ ఎంఎస్ సుబ్బలక్ష్మి పాత్రని కీర్తీ సురేష్ పోషించే అవకాశాలు ఉన్నట్లు కోలీవుడ్ టాక్. తమిళనాడులోని మధురైలో ఒక మధ్యతరగతి కుటుంబంలో పుట్టిన సుబ్బలక్ష్మి ప్రపంచమంతా కీర్తించే గాయనిగా ఎలా ఎదిగారు? ఆమె ఎదుర్కొన్న ఒడిదొడుకులు, ఆనందం, విషాద ఘటనల నేపథ్యంలో ఈ బయోపిక్ తెరకెక్కనుందట. ఈ పాత్రకి కీర్తీ సురేష్ సరైన ఎంపిక అని చిత్ర యూనిట్ ఆమెను సంప్రదించగా, ఆమె పచ్చజెండా ఊపారని టాక్. కాగా ఎంఎస్ సుబ్బలక్ష్మి 2004 డిసెంబరు 11న తుది శ్వాస విడిచారు.

## అందుకే ఓడిపోయాం..



**మన వార్త** ఇండియన్ ప్రీమియర్ లీగ్ హిస్టరీలో మోస్ట్ అండ్ లక్కీ టీం ఏది అంటే అందరికీ గుర్తుకు వచ్చేది రాయల్ చాలెంజర్స్ బెంగుళూరు జట్టు. ఎందుకంటే 17 ఏళ్ల ఐపీఎల్ సీజన్లో ఒక్కసారి కూడా టైటిల్ గెలవలేకపోయింది ఈ జట్టు.ఇక ప్రతిసారి కూడా టైటిల్ ఫేవరెట్ గా బరిలోకి దిగుతూ ఉంటుంది. అయితే వరల్డ్ క్రికెట్లో ఉన్న స్టార్ ప్లేయర్స్ అందరూ కూడా అటు రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టులోనే కనిపిస్తూ ఉంటారు. కానీ ఎందుకంటే ఆ జట్టుకు మాత్రం ఎప్పుడు అదృష్టం కలిసి రాలేదు. కొన్ని కొన్ని సార్లు లీగ్ మ్యాచ్లలో అద్భుతంగా రాణించిన ఈ జట్టు ఇక కీలకమైన నాకౌట్ మ్యాచ్ లలో మాత్రం చెత్త ప్రదర్శన చేసి నిరాశ పరుస్తూ ఉంటుంది అని చెప్పాలి అయితే 2024 ఐపీఎల్ సీజన్లో కూడా ఇదే జరిగింది. తప్పకుండా బెంగళూరు టీం టైటిల్ గెలుస్తుందని అందరూ అనుకున్నారు. కానీ మొదట్లో వరుస పరాజయాలు పాలు కావడంతో ఆ నమ్మకం అందరిలో పోయింది. కానీ ఆ తర్వాత విజయాల బాట పట్టింది బెంగళూరు టీం. అనూహ్యంగా ప్లే ఆఫ్ లో కూడా అవకాశాన్ని దక్కించుకుంది. దీంతో %తీఎ% కి ఈసారి అదృష్టం కలిసి వస్తుందని తప్పకుండా టైటిల్ గెలుస్తుందని అనుకున్నారు అభిమానులు. కానీ ఊహించని రీతిలో అటు ఎలిమినేటర్ మ్యాచ్లో రాజస్థాన్ రాయల్స్ చేతిలో ఓడిపోయింది అన్న విషయం తెలిసిందే. అయితే ఈ ఓటమితో అందరూ నిరాశలో మునిగిపోయారు. కాగా ఇక రాజస్థాన్ చేతిలో ఓటమిపై అటు బెంగళూరు జట్టు కెప్టెన్ డూప్లెసెస్ స్పందించాడు. రాజస్థాన్తో మ్యాచ్లో బ్యాటింగ్లో మెరుగ్గా రాణించలేకపోయాం అంటూ డూప్లెసిస్ చెప్పుకొచ్చాడు మరో 20 పరుగులు చేసి ఉంటే టార్గెట్ ను డిపెండ్ చేసుకునే ఛాన్స్ ఉండేది అంటూ అభిప్రాయపడ్డాడు.